ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్బి, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

9666556646

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నిజామాబాద్ కామారెడ్డి
శనివారం, డిసెంబర్ 6, 2025 పేజీలు: 7

# పల్లె పోరు షురూ




- జిల్లా సరిహద్దులో చెక్‌పోస్టులు
- ఆకస్మిక తనిఖీలు చేస్తున్న కలెక్టర్, ఎస్పీ
- ఈనెల 31 వరకు పోలీస్ యాక్ట్ అమలు
- పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రత

**నిజామాబాద్: డిసెంబర్, 5 (ప్రజా జ్యోతి)** గ్రామ పంచాయతీ ఎన్నికల అధికారులు పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. పోలీసు నిఘా నీడలో ఎన్నికలు నిర్వహించడానికి సర్వం సిద్ధం చేశారు. ఇప్పటివరకు కొన్ని పంచాయతీలు ఏకగ్రీవం కాగా మిగతా పంచాయతీల్లో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల పోరును ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుంది. . మొదటి విడత నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ పూర్తి కావడంతో అభ్యర్థులు ప్రచారంలో కుస్తీ పడుతున్నారు. రెండో విడత నామినేషన్‌లో ఉపసంహరణ శనివారం పూర్తికానుంది. మూడో విడత నామినేషన్ల ఉపసంహరణ 9వ తేదీ వరకు గడువు ఉంది. ఇప్పటికే గ్రామాల్లో ఎన్నికల వేడి మొదలు కాగా ఎన్నికల కోడ్‌ను పకడ్బందీగా అమలు చేయడానికి జిల్లా యంత్రాంగం, ఎన్నికల ప్రచారం నుంచి పోలింగ్ వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు ప్రక్రియ ముగిసే విధంగా పోలీస్ యంత్రాంగం నిరంతరంగా నిఘా పెట్టింది. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

**సమస్యాత్మక గ్రామాలపై పటిష్ట నిఘా**

సమస్యాత్మక గ్రామాల్లో గతంలో జరిగిన పార్లమెంట్, శాసనసభ, స్థానిక ఎన్నికల్లో జరిగిన ఘర్షణలు,

- మిగతా 2లో..

## అవినీతి రహిత సమాజ స్థాపనకై పోరాడుదాం

### అవినీతి నిరోధక శాఖ వారోత్సవాల సందర్భంగా ర్యాలీ ప్రారంభించిన పోలీస్ కమిషనర్

2 లో




## అభ్యర్థుల్లో గుర్తుల గుబులు

### -గుర్తుంచుకోవడం కష్టమే.!

**నాగిరెడ్డిపేట్,డిసెంబర్5(ప్రజాజ్యోతి)**

పార్టీ పరంగా జరిగే ఎన్నికల్లోనైతే ఎవరికి ఏ గుర్తు వస్తుందో ముందే తెలిసి పోతుంది. పంచాయతీ ఎన్నికల్లో మాత్రం నామినేషన్ల ఉపసంహరణ పూర్తయితే తప్ప తెలువదు. గ్రామా పంచాయితీ ఎన్నికల బ్యాలెట్ పత్రంలో నిరక్షరాస్యులు, వయసు పైబడ్డ వారికి అర్థం కాని కొన్ని గుర్తులు ఉండడంతో పోటీచేసే సర్పంచి అభ్యర్థుల్లో భయం పట్టుకుంది. పోటిలో ఉండే వాళ్ల పేర్లలో తెలుగు అక్షరమాల ఆధారంగా గుర్తులను కేటాయిస్తారు. ఈ ఎన్నికల్లో బ్యాలెట్ పత్రాలపై అభ్యర్థుల పేర్లు, ఫొటోలు ఉండవు. కేవలం గుర్తు మాత్రమే ముద్రిస్తారు. ప్రస్తుత

- మిగతా 2లో..



| S. No. | Symbols in English and Telugu | Specimen Symbol |
|---|---|---|
| 1 | Ring ఉంగరము | |
| 2 | Scissors కత్తెర | |
| 3 | Bat బ్యాట్ | |
| 4 | Football ఫుట్ బాల్ | |
| 5 | Lady Purse లేడీ పర్సు | |
| 6 | T.V. Remote | |

# అవినీతి రహిత సమాజ స్థాపనకై పోరాడుదాం

నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 5 (ప్రజా జ్యోతి)
అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం పాత కలెక్టరేట్లో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.ఎస్., జెండా ఊపి ప్రారంభించారు.
ఈ ర్యాలీ కలెక్టరేట్ మైదానం నుండి సాయి రెడ్డి పెట్రోల్ బంక్ వరకు జరిపారు.
అవినీతి రహిత సమాజం కోసం నినాదాలు చేస్తూ ప్రజలను భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య మాట్లాడుతూ.. కరప్షన్ వల్ల వచ్చే నష్టాలు, ఇబ్బందులు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఇలాంటి ర్యాలీల ద్వారా ప్రజలను అవగాహన కల్పిస్తున్నామన్నారు. యాంటి కరప్షన్ బ్యూరో ద్వారా క్యూ ఆర్ కోడ్ రిలీజ్ చేయడం జరిగిందని , క్యూఆర్ కోడ్ ద్వారా ఫిర్యాదులు సమాచారం అందించవచ్చని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కరప్షన్ అనేది షార్ట్ కట్ కాదు ఒక క్రైమ్ అని అలాంటివి జరిగినప్పుడు ప్రజలు స్పందించి సమాచారం అందించి అరికట్టాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో నిజామాబాద్ డిసిపి ( అడ్మిన్ ) బస్వా రెడ్డి, అవినీతి నిరోధక శాఖ డిఎస్పి శేఖర్ గౌడ్ , ఏసీబీ అధికారులు, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెపోరు షురూ

సంఘటనలు రాజకీయ ఘర్షణలు అధ్యయనం చేసి ప్రస్తుతం తీసుకోవలసిన చర్యలపై దృష్టి పెట్టారు. సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక భద్రతా చర్యలను తీసుకుంటున్నారు అవసరాన్ని బట్టి అదనపు బలగాలను సైతం వినియోగించే విధంగా దృష్టి పెట్టారు. ఇప్పటికే జిల్లాలో డిసెంబరు 31 వరకు పోలీస్ యాక్ట్ అమల్లోకి తెచ్చారు. గ్రామాల్లో రాజకీయ పార్టీల నాయకులకు ఎన్నికలు సజావుగా సాగేలా సహకరించే విధంగా సమావేశాలు నిర్వహిస్తున్నారు.

నగదు, మద్యం నిలువలపై నజర్

పంచాయతీ ఎన్నికల్లో నిబంధనలు ఖచ్చితంగా అమలు చేసే విధంగా అధికారులు దృష్టి సారించారు. సర్పంచ్, వార్డు సభ్యులు తమ గెలుపు కోసం ప్రధానంగా డబ్బులు, మద్యం వినియోగించడం సర్వసాధారణం. పోలీస్ యంత్రాంగం నగదు తరలింపు, మద్యం నిలవాలపై దృష్టి పెట్టారు . అభ్యర్థుల ఎన్నికల ఖర్చులపె అధికారులు నిరంతురం పర్యవేక్షిస్తున్నారు. అభ్యర్థుల ఖర్చుకు పరిమితిని ఎన్నికల కమిషన్ విధించింది. ఐదు వేల జనాభాలోపు గ్రామాల్లో పోటీ చేసే సర్పంచ్ అభ్యర్థి రూ1.50 లక్షలు, వార్డు సభ్యుడు రూ 30వేలు, 5 లక్షలపైగా ఉన్న గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థి రూ 2.50 లక్షలు, వార్డు సభ్యుడు రూ 50 వేలు ఖర్చు పరిమితి ఉంది. ఎన్నికల సామగ్రికి లెక్క ఉంది. ఎన్నికల బరిలో ప్రచారానికి ఉపయోగించే సామగ్రికి లెక్క ఉంది. 76 రకాల సామగ్రికి రేట్లు ఎన్నికల సంఘం నిర్ణయించింది. రోజుకు లౌడ్ స్పీకర్ అద్దె 100 వాట్స్ రూ 500, వాట్స్ 200కు రూ 1300, డీజేకు రూ 2 వేలు, ఎల్ఈడీ స్క్రీన్‌కు సైజ్‌ని బట్టి ఒకరోజు కిరాయి రూ 5 వేలు నుంచి 12 వేలు, వాహనంపై ఎల్ఈడీ అమర్చితే రూ 8 వేలు నుంచి 20 వేల వరకు చార్జిలు నిర్లయించారు. వీడియోగ్రాఫర్ కెమెరాతో కలిపి నెలకు రూ 22050, డ్రోన్ కెమెరాకు ఒక రోజు రూ3500, అడియో క్యాసెట్ రికార్డు రూ 2500,ఆటోతో రూ 3 వేలు నలుగురైదుగురు కూర్చునే వేదిక రోజుకు రూ 150 నుంచి రూ 2800 వరకు ఉంది. క్లాత్ బ్యానర్లు ఫీట్లలో సైజ్‌ను బట్టి రూ 9 నుంచి రూ 13 వరకు, ఫ్లెక్సీ బ్యానర్లు స్క్వైర్‌ఫీట్ రూ 7, హోర్డింగ్ ఫ్లెక్సీ రూ5 వేల నుంచి రూ 6వేల వరకు ధర నిర్ణయించారు. ఒక బ్యాడ్జీ రేటు రూ 10, పోస్టర్లలో మల్టీకలర్ సంఖ్యను బట్టి రూ 8500 నుంచి 75 వేలు, పూల దండ చిన్నది రూ 50, కలర్ పేపర్లతో రూ 150, పూలతో రూ 400, కరపత్రాలు ఒకటి రూపాయి, శాలువ రూ 50, ప్లకార్డులు రూ 25, జెండాలు రూ 5 నుంచి రూ 18 వరకు, డ్రైవర్‌తో కలిపి కారు, జీపు, టెంపో, ట్రక్, వాహనాల అద్దె రూ 2500, ఇన్నోవా, సూమో రూ 3500, కారు రూ 2 వేలు, మూడు చక్రాల వాహనం రూ850, డీసీఎం వ్యాన్ రూ 3వేలు, మినీ బస్ 25సీట్ల పరిమితి రూ4500, టాటాఏస్ వాహనం రోజుకు రూ 1600, బోలెరో రూ 3000, డీలక్స్ రూ 2200, సాధారణ గది రూ 1200, ఏసీ ఫంక్షన్ హాల్ కుర్చీలతో అర్బన్‌లో రూ 15 వేలు, రూరల్‌లో ఏసీ ఫంక్షన్ హాల్ రూ 10 వేలు, అర్బన్‌లో ఏసీ లేని ఫంక్షన్ హాల్ రూ 8 వేలు, రూరల్‌లో ఏసీ లేని ఫంక్షన్ హాల్ రూ 10 వేలు, టెంట్ బట్టిరూ800, సైడ్‌వాల్స్ రూ 30, కార్పెట్లు రెడ్ రూ 350,పెద్ద సైజ్ గ్రీన్ రూ 600 నిర్ణయించారు. లస్సీ, సాఫ్ట్ డ్రింక్ ఒకటి రూ 10, వాటర్ ప్యాకెట్ ఒక రూపాయి, వాటర్ బాటిల్ రూ 20, వాటర్ క్యాన్ 20లీటర్లు రూ10, టీ రూ 5, కాఫీ రూ 10, బ్రేక్‌ఫాస్ట్ రూ 35, వెజిటేబుల్ ప్లేట్ భోజనం రూ 50, నాన్‌వెజిటేబుల్ ప్లేట్ రూ 100, చికెన్ బిర్యానీ రూ 100, మటన్ బిర్యానీ రూ 120, పెద్ద సమోసా ఒకటి రూ 6, చిన్న సమోసా రూ 2, ప్లేట్ మిర్చి, బజ్జీ, పకోడి రూ 20, లెమన్ బియ్యం ప్లేట్ రూ 40 ధరలను నిర్ణయించారు.

## గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం. టి.అనూప వివేక్ గౌడ్



బోధన్ డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి)

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామంలో శుక్రవారం సర్పంచ్ అభ్యర్థి టి.అనూప వివేక్ గౌడ్ ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ జోరుగా ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ గా పోటీ చేస్తున్నా తనకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి టి.అనూప వివేక్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి పనులు చేసి జాన్కంపేట్ గ్రామాన్ని ఆదర్శగ్రామము తీర్చిదిద్దుతామని ఆమె అన్నారు.గ్రామ



ప్రజలు మమ్ములను ఎల్లవేళలా ఆదరించాలని కోరారు. ప్రజల కోసం పనిచేస్తానని,ఎప్పుడు ఏ సమస్య వచ్చినా, ప్రజలకు అందుబాటులో ఉండి పని చేస్తామని అన్నారు. గ్రామంలో రోడ్లు,డ్రైనేజిల నిర్మాణం చేపడుతానని,రెవెన్యూ, ఇరిగేషన్,కరెంట్ సమస్య, తాగు నీటి,సమస్య,పరిష్కరిస్తామని, ప్రజల కోసం పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రజలు ఉంగరం గుర్తుకే ఓటు వేసి నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలన్నదే తమ లక్ష్యం అని స్పష్టం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## అభ్యర్థుల్లో గుర్తుల గుబులు

ఎన్నికల్లో ఉంగరం,కత్తెర,బ్యాట్, ఫుట్‌బాల్,లేడీ పర్సు,టీవీ రిమోట్,టూత్‌పేస్ట్,స్పానర్, చెత్తడబ్బా,నల్లబోర్డు వంటివి వరుస క్రమంలో ఉన్నాయి. తక్కువ మంది పోటీలో ఉంటే పైన ఉన్న మూడు,నాలుగు గుర్తులు కేటాయిస్తారు.కానీ ఆ గుర్తులు గుర్తు పట్టేలానే ఉన్నా ఆ తర్వాతవి వస్తే మాత్రం ఇబ్బందేనని అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. పోటీలో ఆరుగురే ఉంటే ఆఖరు వ్యక్తికి టీవీ రిమోట్ వస్తుంది.దానికింద నోటా ఉంటుంది.వృద్ధులకు వీటి గురించి పెద్దగా తెలియదు.రెండింటికీ కాస్త దగ్గరి పోలిక కనిపిస్తుంది.రిమోట్‌పై వేయాల్సిన ఓటు నోటా మీదకు ఎక్కడ పోతుందోనన్న భయం అభ్యర్థుల్లో పట్టుకుంది. చివర్లో నోటా ఉన్నందున మన గుర్తు ఆఖర్లో ఉంటుందని చెప్పేందుకు వారికి వీలుండదు. అందరికీ తెలిసే మంచం, పలక, చెప్పులు, పడవ, కొబ్బరి చెట్లు వంటివి ఎక్కడో ఆఖర్లో పెట్టారు.నేడు మధ్యాహ్నం 3గంటలకు నామినేషన్ల ఉపసంహరణ పూర్తియినా తరవాత పోటీలో ఉండే అభ్యర్థులకు గుర్తులు కేటాయించానున్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందుంటాం

### సుంచనకోట అనురాధ



బోధన్ డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి)

గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్న వాటిని పరిష్కరించడంలో ముందుంటానని సుంచనకోట అనురాధ రాధాకిషన్ గౌడ్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జానకంపేట్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సుంచనకోట అనురాధ రాధాకిషన్ గౌడ్ లు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపిస్తే గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్న వాటిని పరిష్కరిస్తానని అన్నారు. అలాగే ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని గ్రామ ప్రజలకు అందేలా కృషి చేస్తామని అన్నారు. గ్రామ అభివృద్ధి కుంటుపడి పదిహేను సంవత్సరాలు వెనక్కి వెళ్లిందని తనకు ఓటేసి గెలిపిస్తే అభివృద్ధిలో మరో పదిహేను సంవత్సరాలు ముందుండేలా చూస్తామని అన్నారు. ఎన్నికల బ్యాలెట్ పత్రంలో ఎనిమిదవ నెంబర్ లో గల పాన గుర్తుకు ఓటు వేసి అత్యంత మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సుంచన కోట వరద గౌడ్, తాళ్ళ విజయ్ కుమార్ గౌడ్, జహీర్, అశ్వాక్, మహిళలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ మేధావి అంబేద్కర్ వర్ధంతి

## డిసెంబర్ 6 అంబేద్కర్ ప్రత్యేకం

నిమ్మల బాలకిషన్ ముదిరాజ్, పిఆర్టియు





**రామారెడ్డి డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి)**

అంబేద్కర్ వర్ధంతి ప్రపంచంలోనే మేధావి వర్గంలో ఒకడైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆయన వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘనమైన నివాళు లు అర్పిస్తూ మరోసారి భారతదేశంలోని అణగారిన వర్గాలకు, బహుజనులకు, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయ వెనుకబడిన వర్గాలకు ఆ మహానుభావుడు చేసిన కృషిని సాగిస్తూ ..మరొకసారి అతని జ్ఞాపకాలను గుర్తు చేసుకుందాం. చిన్నతనంలో చదువుకోవడానికి అనేక విధాలుగా అవమానాలకు గురై ప్రపంచంలోనే అత్యధికంగా డిగ్రీ పట్టాలు పొందినటువంటి ఉన్నత విద్యావంతుడు. భారతదేశ మూలవాసులకు దిశా నిర్దేశం చేసిన మార్గదర్శకుడు, బహుభాష కోవిదుడు, భారతీయుల మధ్య ఉన్నటువంటి అంతరాలను తొలగించడానికి ప్రజాస్వామ్యమే సరైనదని నిర్ణయించి, ఏ ప్రభుత్వమైనా ప్రజల భాగస్వామ్యం ఉంటేనే అందరికీ సమన్యాయం జరుగుతుందన్న ఉద్దేశంతోనే భారత రాజ్యాంగం అనేటటువంటి ఒక గొప్ప కార్యాన్ని రచించడానికి అహర్నిశలు కృషిచేసి దేశంలోని అన్ని వర్గాలు ,అన్ని భాషలు వారికి సరియైన న్యాయం జరిగేటట్లుగా రాజ్యాంగ రచనను చేపట్టి భావితరాలు రాజకీయ పదవుల ద్వారానే తమ అస్తిత్వాన్ని కాపాడుకుంటూ, సామాజిక హెూదాను, రాజకీయ పదవులను. ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుచుకోవడానికి భారత రాజ్యాంగంలో సామాజిక న్యాయం అనే అంశాన్ని చేర్చడం, నాయకులు నోటు ద్వారా కాకుండా ఓటు ద్వారా ఎన్నిక కాబడాలని గట్టిగా నమ్మిన నాయకుడు. ఆ మహానుభావుడి కృషి వల్లనే నేడు సమాజంలో ఎంతో కొంత బహుజనులు తమ స్థితిగతులను మెరుగుపరుచుకోవడం జరిగింది .ఇంకా ఇప్పటికి చాలా జాతుల వారు, చాలా కులాల వారు రాజకీయ పదవులకు దూరంగా ఉంటూ, ఆర్థికంగా వెనుక బాటు కు గురికావడం, సామాజికంగా, మానసికంగా, అంటరానివారుగా కొనసాగడం సిగ్గుచేటు .ఎప్పుడైతే భారతీయులమైన మేమంతా ఒకటేనని భావనతో, ఉన్నవాడు లేని వాడి గురించి ఆలోచించడం, చదువుకున్న ప్రతి వ్యక్తి తన తోటి సహచరునికి విద్యావంతుని చేయడానికి సంకల్పించడం, సొంత లాభం కొంత మానుకి పొరుగు వారికి సహాయపడినప్పుడు మహానుభావుడికి మనం అర్పించి నిజమైన నివాళి. జై అంబేద్కర్.

# నామినేషన్ దాఖలు చేసిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు మేకల విట్టల్

**బాన్సువాడ, బీర్కూర్ ఆర్ సి డిసెంబర్ 05 (ప్రజా జ్యోతి)**

బీర్కూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు మేకల విట్టల్ ఘనంగా నామినేషన్ దాఖలు చేశారు. శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి మద్దతుతో, తన ప్యానెల్ వార్డు సభ్యులతో కలిసి ఆయన మంగళవారం నామినేషన్ సమర్పించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో అభిమానులు, మిత్రులు, కుటుంబ సభ్యులు ర్యాలీగా ఆయనతో కలిసి నడిచి శక్తివంతమైన ప్రజా మద్దతును చాటారు.

అనంతరం ప్రజా జ్యోతి ఆర్.సి. రవికుమార్‌తో మాట్లాడిన మేకల విట్టల్, "బీర్కూర్ ప్రజల ఆశీర్వాదమే నాకు శక్తి. గ్రామంలో విద్యుత్, నీరు, పారిశు ద్ధ్యం, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు తీసుకువచ్చి ప్రజలకు సేవ చేయడం నా లక్ష్యం" అని తెలిపారు.


ఉపాధ్యాయవృత్తి నుండి విశ్రాంతి తీసుకున్న తర్వాత కూడా, విట్టల్ లయన్స్ క్లబ్ సభ్యునిగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామస్థుల విశ్వాసాన్ని గెలుచుకున్నారు. ఆయనది మృదు స్వభావం, అందరితో కలిసిమెలిసి ఉండే కారణంగా చిన్నవారి నుండి పెద్దవారి వరకు ప్రతి ఒక్కరికీ ఆయనతో ప్రత్యేక అనుబంధం ఉంది.

గ్రామస్థులు మాట్లాడుతూ,
"మేకల విట్టల్ వంటి మంచి మనిషి సర్పంచయ్యితే బీర్కూర్ ను. అన్ని విధాలుగా అభివృద్ధి వేగవంతమవుతుంది. ప్రజలతో అడుగు అడుగునా ఉండే నాయకుడు ఆయన" అని అభిప్రాయపడ్డారు.సర్పంచ్ గా గెలుపు సాధిస్తే గ్రామ అభివృద్ధికి అన్నివేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేస్తానని మేకల విట్టల్ హామీ ఇచ్చారు.




# గుర్జల్ తాండ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి భారీ విరాళాలు





**గాంధారి, డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని గుర్జాల్ తాండ గ్రామపంచాయతీ పరిధిలో నిర్మాణం జరుగుతున్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కోసం భక్తులు, గ్రామ పెద్దలు, స్థానిక దాతలు భారీగా విరాళాలు అందజేసి తమ సేవాభావాన్ని చాటిచెప్పారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దాతలు తమ వంతు సహకారాన్ని అందించారు.దాతలుగా బామన్ మల్కాన్ రూ.50,111/-, గజరాజ్ రూ.50,101/-, బిడల ప్రేమ్ సింగ్ రూ.25,111/-, బామన్ గంగా రామ్ రూ.20,000/-, మంజ గోపాల్ సింగ్ రూ.50,100/- రూపాయలను భక్తిపూర్వకంగా సమర్పించారు. అందిన విరాళాలు ఆలయ నిర్మాణ పనులకు వినియోగించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.శ్రీ ఆంజనేయ స్వామి కృపతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆశిస్తూ భక్తులు నమస్కారములు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# మొక్కజొన్న సేకరణ కేంద్రాల్లో తనిఖీలు

## ఎరువులు-విత్తనాల నిల్వలను పరిశీలించిన వ్యవసాయ శాఖ

**గాంధారి, డిసెంబర్ 05 (ప్రజా జ్యోతి)**

గాంధారి మండలంలో వ్యవసాయ విభాగం శుక్రవారం రోజు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కజొన్న సేకరణ కేంద్రం చద్మల్ గ్రామంలో పరిశీలనలు జరిపినట్టు మండల వ్యవసాయ అధికారి రాజలింగం తెలిపారు.చద్మల్ సేకరణ కేంద్రాన్ని సందర్శించిన ఆయన, రైతులకు అందిస్తున్న సేవలు, తూకం విధానం, నిల్వ విధానాలు, కొనుగోలు ప్రక్రియలను ప్రత్యక్షంగా పరిశీలించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు.తర్వాత గాంధారి మండల కేంద్రంలోని ఎరువులు, విత్తనాల గోదాములను పరిశీలించినట్టు వెల్లడించారు. రైతులకు సరఫరా చేసే ఎరువులు, విత్తనాల లభ్యత, నాణ్యత, నిల్వలను ధృవీకరించినట్లు తెలిపారు. అక్రమ నిల్వలు, అధిక ధరలు వసూలు విషయంలో ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రాజలింగం మాట్లాడుతు..రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించడం మా ప్రధాన లక్ష్యం. సేకరణ కేంద్రాల్లో పారదర్శకత ఉండాలి. ప్రతి రైతు సౌకర్యంగా పంటను అమ్ముకునేలా చర్యలు తీసుకుంటాం" అని అన్నారు.







# ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపుతా

### సర్పంచ్ అభ్యర్థి మాధోజీ వందన బల్వంత్ రావు



**గాంధారి, డిసెంబర్ 05 (ప్రజా జ్యోతి)**
గాంధారి మండలంలోని మతు సంగం గ్రామ సర్పంచ్ అభ్యర్థి మాధోజీ వందన బల్వంత్ రావు గ్రామ ప్రజలను ఆశీర్వాదం కోరుతూ తమ అభ్యర్థిత్వాన్ని ప్రకటించారు. గ్రామ అభివృద్ధి పట్ల తనకు ఉన్న నిబద్ధతను వివరించిన ఆయన, "ఒకసారి అవకాశం ఇవ్వండి%ౌ% అభివృద్ధి చేసి చూపిస్తా" అని ప్రజలకు పిలుపునిచ్చారు.బల్వంత్ రావు మాట్లాడుతూ..గ్రామ ప్రజలకు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అందుబాటులో ఉండి సేవ చేయడం తన ధ్యేయమని పేర్కొన్నారు. గ్రామంలోని అక్కలు, అన్నలు, తమ్ముళ్లు, చెల్లెళ్లు మరియు ముఖ్యంగా యువతకు అవసరమైన అన్ని రంగాల్లో సహాయం అందించేందుకు అహర్నిశలు కృషి చేస్తానని చెప్పారు.అభివృద్ధి చేయాలనే ఆశయం ఉన్న వారికే అధికారం ఇచ్చినప్పుడు గ్రామం ముందుకు సాగుతుంది. ఆశతో ఉన్నవాడికి అధికారం ఇస్తే స్వార్థం పెరుగుతుంది. ఆశయంతో ఉన్న నాకు ఒక్క అవకాశం ఇవ్వండి. మీ అమూల్యమైన ఓటుతో నన్ను గెలిపించండి" అని ఆయన ప్రజలను కోరారు.గ్రామ అభివృద్ధి తనకు అత్యంత ప్రాధాన్యమని, మౌలిక సదుపాయాల విస్తరణ నుంచి యువత సాధికారత వరకు ప్రతి రంగంలో పటిష్టమైన మార్పులు తీసుకురావడానికి పనిచేస్తానని బల్వంత్ రావు హామీ ఇచ్చారు.

# బిజెపి పార్టీలోకి భారీగా చేరికలు



**సదాశివనగర్, డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి)**
ఎన్నికలవేళ రాజకీయ వాతావరణం వేడెక్కుతుంది. గ్రామీణ స్థాయిలో పార్టీ మార్పులు వేగం పుంజుకుంటున్నాయి. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు పెద్ద షాక్ తగిలింది. సదాశివనగర్ మండలం భూ%శీ%పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు సదాశివ నగర్ మండల అధ్యక్షులు కుంట రా%శీ%రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో భారీగా చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ పాలనకు ఆకర్షితులై దేశానికి సేవ చేసే మేము సైతం అంటూ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ, గ్రామాల సమస్యలను పరిష్కరించేందుకు బీజేపీపై నమ్మకంతో పలువురు యువకులు, గ్రామ పెద్దలు, మహిళలు కమల దళంలోకి అడుగుపెట్టారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ శక్తివంతమైన ప్రత్యామ్నాయంగా ఎదుగుతుందని అభివృద్ధి సేవ మా లక్ష్యం అని పేర్కొన్నారు.స్థానిక బీజేపీ నాయకుల సమక్షంలో జరిగిన కార్యక్రమంలో కొత్తగా చేరిన నాయకులు పార్టీ భావజాలానికి ఆకర్షితులయ్యామని, గ్రామాల అభివృద్ధే తమ లక్ష్యమని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తాము ముందుండి పనిచేస్తామని అన్నారు

# ఆదరించండి అభివృద్ధి చేస్తా

### ప్రజల కోసమై పని చేస్తా
### దోమకొండ సర్పంచ్ అభ్యర్థి పున్న లక్ష్మణ్



**దోమకొండ డిసెంబర్ 5 (ప్రజా జ్యోతి)**

దోమకొండ ప్రజల కోసం అహర్నిశలు పనిచేస్తానని సర్పంచ్ అభ్యర్థి పున్న లక్ష్మణ్ అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని ప్రజలకు కావాల్సిన అన్ని రకాల సదుపాయాలను మౌలిక వసతులను సమకూరుస్తానని వివరించారు. విద్య వైద్య రంగాలు మరింత పటిష్టంగా చేస్తానని అదేవిధంగా యువతకు కావలసిన క్రీడా ప్రాంగణం అభివృద్ధి చేస్తానని వివరించారు గ్రామంలో వృద్ధులకు కావాల్సిన పెన్షన్ అవకతవకలు లేకుండా అందుకునేలా చేస్తానని అన్నారు గ్రామంలో ముఖ్యంగా ఎదురయ్యే నీటి సమస్యలు మురుగునీటి సమస్యలు పరిష్కరిస్తానని వెల్లడించారు గ్రామ అభివృద్ధికి కావాల్సిన అన్ని విషయాలలో ముందుంటానని స్పష్టం చేశారు

## మదన్ హిప్పరగ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా షాట్కర్ హనుమంత్ నామినేషన్ దాఖలు



**జుక్కల్ ఆర్సి డిసెంబర్ 05 ప్రజా జ్యోతి**
మదన్ హిప్పరగ గ్రామ పంచాయతీలో సర్పంచ్ అభ్యర్థిగా షాట్కర్ హనుమంత్ పదవికి నామినేషన్ దాఖలు ప్రక్రియ శుక్రవారం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా అభ్యర్థులు సంబంధిత అధికారుల సమక్షంలో తమ నామినేషన్ పత్రాలను సమర్పించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నామినేషన్ స్వీకరణ ప్రశాంత వాతావరణంలో కొనసాగగా గ్రామస్థులు కూడా భారీగా హాజరయ్యారు.అభ్యర్థుల నామినేషన్ దాఖలు సందర్భంగా గ్రామంలో ఎన్నికల హడావిడి మొదలైంది. ప్రజలు తమ అభిరుచులకు అనుగుణంగా అభ్యర్థులకు మద్దతు తెలుపుతున్నారు. అధికారులు నామినేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించారు. తదుపరి తనిఖీలు, ఉపసంహరణ తేదీలు పూర్తయిన తర్వాత తుది అభ్యర్థుల జాబితాను విడుదల చేయనున్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న దోకి లచ్చయ్య

### కత్తెర గుర్తుకు ఓటేయండి





**రామారెడ్డి డిసెంబర్ 05 (ప్రజా జ్యోతి)**
మండల కేంద్రంలోని ఇస్సన్నపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల వేడి తారాస్థాయికి చేరుకున్న నేపథ్యంలో, కత్తెర గుర్తు సర్పంచ్ అభ్యర్థి డోకి లచ్చయ్య ప్రచారంలో దూసుకుపోతున్న తరుణం.గ్రామస్తుల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. ఇంటింటికీ తిరుగుతూ, తనదైన శైలిలో ఓటర్లను ఆకట్టుకుంటూ అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కచ్చితంగా అభివృద్ధి ధ్యేయంగా ప్రజలకు సేవ చేయడానికి ముందుకు వచ్చాను అన్నారు. గ్రామ అభివృద్ధి తన లక్ష్యమని, గతంలో పెండింగ్‌లో ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇస్తున్నారు. మాటతీరు, ప్రజలతో మమేకమయ్యే తీరు యువతతో పాటు భారీ ఎత్తున మహిళలు ప్రచారంలో పాల్గొన్నారు. దీంతో, ఈసారి సర్పంచ్ ఎన్నికల్లో అధిక మెజార్టీతో ఎన్నికయ్యే అవకాశం ఉందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

## ఎన్నికల సామాగ్రి సిద్ధం..



**నాగిరెడ్డిపేట్,డిసెంబర్05(ప్రజాజ్యోతి):**
నాగిరెడ్డిపేట్ మండలంలోని వివిధ గ్రామాలలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సామాగ్రిని అధికారులు సిద్ధం చేస్తున్నారు.ఇందులో భాగంగా మండలంలోని 27 గ్రామపంచాయతీలలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రిని శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బంది సిద్ధం చేశారు.పోలింగ్ రోజు అవసరమైన సామాగ్రిని వార్డుల వారీగా విభజించి సిద్ధంగా ఉంచామని,మిగతా సామాగ్రి రాగానే వాటిని కూడా వార్డుల వారిగా చేర్చి ట్రంకు పెట్టెలలో భద్రపరిచి పంపిణీకి సిద్ధం చేస్తున్నట్లు ఇంచార్జి ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేత

**రామారెడ్డి డిసెంబర్ 05 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి మండల కేంద్రంలో శుక్రవారం ఈర్ల రమేష్ కూతురు అనారోగ్యంతో కాలం చేయడం వలన వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా తోటి మిత్రుడు కురుమ ప్రవీణ్ స్వయంగా సహృదయంతో బాధిత కుటుంబానికి 5000/- రూపాయలు అందజేయడం జరిగింది



# అవినీతిని కాల్చే కాగడానవుతా: బాలగోని రాజాగౌడ్

- గ్రామ అభివృద్ధి నా లక్ష్యం
- నిరక్షరాస్యత నిర్మూలనకై గ్రంథాలయం
- సాగు తాగు నీటి కొరత లేకుండా చేస్తా
- శాశ్వత రోడ్ల నిర్మాణం

**భిక్కనూరు,డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి)**

బిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా రైతుల మన్ననలు పొందిన విద్యావేత్త మరియు రాజకీయ అనుభవం కలిగి నిత్యం ప్రజల మధ్యలో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసిన బాలగోని రాజా గౌడ్ కాంగ్రెస్ పార్టీ నుండి కత్తెర గుర్తుతో సర్పంచి బరిలో నిల్చుని, అవినీతి రహిత గ్రామంగా గ్రామ రూపు రేఖలు మారుస్తానని అన్నారు.

**గ్రంథాలయ స్థాపన**

గ్రామంలోని పేద, మధ్యతరగతి విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని వారి శ్రేయస్సుకే గ్రంథాలయ నిర్మాణం చేపట్టి గ్రామాన్ని ప్రగతి పథంలో నడపాలన్నదే తన లక్ష్యం అన్నారు.

**మౌలిక సదుపాయాల అభివృద్ధి**

గ్రామంలో రోడ్లు, సాగునీరు, తాగునీరు, ఆరోగ్యం వంటి సమస్యలను పరిష్కరించి స్మశాన వాటికకు ప్రత్యేక రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేసి గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముక గా నిలుస్తానని తెలిపారు. కాబట్టి గ్రామస్తులు తమ అమూల్యమైన ఓటును వేసి గ్రామ అభివృద్ధికి పాటుపడే సదవకాశాన్ని కల్పించి గెలుపు దిశగా ఆశీర్వదించాలని ఇంటింటి ప్రచారంలో భాగంగా గ్రామస్తులను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ గుడిసె విట్టల్, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రచారం చేపట్టారు.



## మద్నూర్ మండలంలో బీఆర్ఎస్ శక్తి ప్రదర్శన రౌతువార్ ఈశ్వరమ్మ నామినేషన్ దాఖలు



**జుక్కల్ ఆర్సి డిసెంబర్ 5 ప్రజా జ్యోతి**

మద్నూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మరోసారి తమ శక్తి, ఐక్యత, ప్రజాధారాన్ని ఘనంగా చాటుకుంది. జుక్కల్ మాజీ శాసన సభ్యులు హన్మంత్ షిండే గారి అద్భుత నాయకత్వం, మార్గదర్శకత్వంతో బీఆర్ఎస్ తరపున మద్నూర్ సర్పంచ్ అభ్యర్థిగా నిలిచిన రౌతువార్ ఈశ్వరమ్మ నామినేషన్ దాఖలు కార్యక్రమం శుక్రవారం భారీ ఎత్తున నిర్వహించబడింది.ప్రత్యేక ఆకర్షణగా బ్యాండ్ మేళాలు, పెద్ద ఎత్తున టపాకాయలు పేలుస్తూ, మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ కొనసాగింది. వందలాది మంది కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువత ర్యాలీలో పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థికి తమ అండగానూ, ఐక్యంగానూ నిలబడ్డారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే గారు మాట్లాడుతూ
"మద్నూర్ అభివృద్ధి కోసం బలమైన నాయకత్వం అవసరం. ఆ బాధ్యతను అందుకోగల నాయకురాలు ఈశ్వరమ్మ. గ్రామాభివృద్ధి, సేవ, పారదర్శకతు ఇవన్నీ బీఆర్ఎస్ లక్షణాలు. ప్రజల ఆశీర్వాదంతో మద్నూర్ మరింత ముందుకు సాగుతుంది" అని అన్నారు.

తరువాత మద్నూర్ కేంద్రంలో సర్పంచ్ ఎన్నికలకు నామినేషన్ దాఖలు ప్రక్రియను ఘనంగా పూర్తి చేశారు.

బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నిండిపోయిన ఈ కార్యక్రమం మద్నూర్ లో ఎన్నికల వాతావరణాన్ని మరింత ఉత్కంఠభరితంగా మార్చింది

# సీతాయిపల్లి-కంచుమహల్ అటవీ మార్గంలో చిరుత సంచారం

### వాహనదారుల్లో ఆందోళన

**గాంధారి, డిసెంబర్ 05 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని సీతాయిపల్లి%-%కంచుమహల్ అటవీ రహదారిలో తరచు రాత్రి చిరుతపులి కనిపించడంతో స్థానికులు అత్యంత భయాందోళనకు గురయ్యారు. సన్నని అటవీ మార్గం కావడంతో రాత్రివేళ ఈ రహదారిని ప్రయాణించే వాహనదారులు, గ్రామస్తులు తీవ్ర అసురక్షిత భావంతో ఉన్నారు.స్థానిక వాహనదారులు మాట్లాడుతూ%ొ% "ఇటీవలి కాలంలో రాత్రివేళ ఈ ప్రాంతంలో చిరుత తరచూ కనిపిస్తోంది. అటవీ మార్గం కావడంతో ఎప్పుడూ ఏం జరుగుతుందో తెలియక భయపడుతున్నాం" అని ఆందోళన వ్యక్తం చేశారు.కంచుమహల్%-%సీతాయిపల్లి మార్గం ద్వారా గాంధారి, బాన్సువాడ వైపు వెళ్లే ప్రయాణికులు కూడా రాత్రి ప్రయాణం పూర్తిగా మానేసే స్థితికి వచ్చారు. పంటలు, పొలాలు ఉన్న రైతులు తమ పొలాలకు రాత్రివేళ వెళ్లడానికి జంకుతూ ఉన్నారని తెలిపారు.స్థానికులు మాట్లాడుతూ%ొ% "చిరుత సంచారం పెరుగుతోంది. పశువులకు, చిన్నపిల్లలకు ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. ఫారెస్ట్ అధికారులు



వెంటనే చర్యలు తీసుకుని పహారా బృందాలు ఏర్పాటు చేయాలి" అని డిమాండ్ చేశారు.గత కొన్ని రోజుల క్రితం ఫారెస్ట్ అధికారులు ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ, ప్రజలు మాత్రం మరింత బలమైన జాగ్రత్తలు, రాత్రివేళ అదనపు పహారా అవసరమంటున్నారు.స్థానికులు త్వరితగతిన చర్యలు తీసుకుని తమ భద్రతను కాపాడాలని అటవీ శాఖను కోరుతున్నారు.

### కారు బోల్తా... త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

**నాగిరెడ్డిపేట్,డిసెంబర్05 (ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండలంలోని బంజారా గ్రామం వద్ద జాతీయ రహదారిపై కారు అదుపుతప్పి బోల్తా పడిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బోధన్ నుంచి హైదరాబాద్ పని నిమిత్తం సుబ్బారావు, సుజాత భార్యాభర్తలు కలిసి వెళ్తుండగా,మండలంలోని బంజారా వద్ద వారు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి బోల్తా పడిింది.దింతో వారికీ స్వల్ప గాయాలయ్యాయని కారు ధ్వంసం అయినట్లు స్థానికులు తెలిపారు.



## ఇంటింటా ప్రచారం ఆశీర్వదించండి




**మాచారెడ్డి డిసెంబర్ 5.(ప్రజా జ్యోతి)**

బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన మాచారెడ్డి మండలం గజ్యానాయక్ తండా సర్పంచ్ అభ్యర్థి అల్లే షాలిని బ్రహం శుక్రవారం ప్రచారంలో భాగంగా ఇంటికి తిరుగుతూ గతంలో బిఆర్ఎస్ పార్టీ చేసినా అభివృద్ధి పనులు సీసీరోడ్లు,డ్రైనేజీలు,బీటీ రోడ్లు, గ్రామ పంచాయతీ, రైతు వేదిక, సబ్స్టేషన్, సెంట్రల్ లైటింగ్,బతుకమ్మ మెట్లు,స్మశాన వాటిక,డంపింగ్ యార్డు,గ్రామ పంచాయతీ ట్రాక్టర్,వాటర్ ట్యాంకర్,ఇలా చెప్పుకుంటూ పోతూ చాలా ఉన్నాయి అని,గుర్తు చేసుకుంటూ ఓటర్లను కలవడం జరిగింది. ఓటర్లను కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో గజ్యానాయక్ తండా మాజీ సర్పంచ్ భూక్య హోంజినాయక్, గ్రామ అధ్యక్షుడు తోకల కిషన్, మాజీ కోప్షన్ అబ్దుల్ ఖాన్, భూక్య భాస్కర్, షేక్ ఎజాజ్, తుమ్మ శ్రీనివాస్,అంజనేయూలు, సేవియ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘ నాయకులకు సన్మానం



**నాగిరెడ్డిపేట్(ఎల్లారెడ్డి),డిసెంబర్05(ప్రజాజ్యోతి):**

ఎల్లారెడ్డి పట్టణంలో నూతనంగా ఎన్నికైన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీధర్, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కిషన్ గుప్తా,ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి ముత్యపు సుదర్శన గుప్తాను శుక్రవారం మాజీ జడ్పీటీసీల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘ అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి కొత్తగా ఏర్పడిన కమిటీ మరింత కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కిష్టయ్య , తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర సైన్స్ ఎగ్జిబిషన్‌కీ తరలివెళ్లిన మోడల్ స్కూల్ విద్యార్థులు

**ఎల్లారెడ్డి, డిసెంబర్-5(ప్రజా జ్యోతి)**

రాష్ట్రంలోని 194 మోడల్ స్కూళ్లలోని విద్యార్థుల కోసం ఈసారి ప్రత్యేకంగా ఇగ్నైట్-2025 పేరిట రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌ను నిర్వహిస్తున్నారు. ఈ సైన్స్ ఎగ్జిబిషన్లో పాల్గొనేందుకు ఎల్లారెడ్డి మోడల్ విద్యార్థులు వెళ్లినట్లు ప్రిన్సిపాల్ గాంధీ తెలిపారు. ఈకార్యక్రమంలో గైడ్ టీచర్లు లక్ష్మణ్ సింగ్, శిల్ప ఉపాధ్యాయులు ప్రియదర్శిని, రాజశేఖర్, బలవంతరావ్, విద్యా రమణలు పాల్గొన్నారు.



# ఖద్దరు బట్టలను కాదు.. కాలే కడుపుని గెలిపించండి : ధర్మగళ్ళ రాజయ్య

- పదునెక్కుతున్న పంచాయతీ ఎన్నికలు
- లూటీ చేసేటోడు కాదు అభివృద్ధి చేసేవాడు కావాలి
- గెలుపు కోసం కాదు మార్పు కోసం నా ఈ ప్రయత్నం
- డబ్బు కాదు ఈసారి ధర్మం గెలవాలి



**భిక్కనూరు, డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు మండలం తిప్పాపూర్ గ్రామానికి చెందిన ధర్మ గళ్ళ రాజయ్య గ్రామపంచాయతీ కార్యదర్శిగా సేవలను అందించడమే కాకుండా, గ్రామ అభివృద్ధి మూలాలు తెలిసిన వ్యక్తిగా, ఉపాధ్యాయుడిగా సేవలను అందించినా ఒక ఒక విద్యావేత్త, గ్రామ ఎంపీటీసీ గా గెలుపొంది సంవత్సర కాలం ఎంపీపీగా సేవలను అందించి, ఐదు సంవత్సరాలు వైస్ ఎంపీపీ గా సేవలను అందించిన రాజకీయ అనుభవం కలిగిన ధర్మ గల రాజయ్య బి.ఆర్.ఎస్ పార్టీ తరపున బ్యాట్ గుర్తుతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్నాడు.

**మార్పు చేసి చూపిస్తా**

గ్రామంలోని వీధులలో విద్యుత్ దీపాల వెలుగులు, సోలార్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి, గ్రామానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేసేలా కృషి, డ్రైనేజీ వ్యవస్థకు మెరుగులు, తాగు, సాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి, వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న వృద్ధులకు పెన్షన్ ఇంటింటికి వెళ్లి ఇచ్చేలా మార్పు చేస్తా అన్నాడు.

**మినీ గ్రంథాలయం ఏర్పాటు**

గ్రామంలోని పేద మధ్య తరగతి విద్యార్థుల అభివృద్ధి కొరకు పాఠశాల మరియు కళాశాలలో అందుబాటులో లేని పుస్తకాలను మినీ గ్రంథాలయంలో విద్యార్థులకు అందుబాటులో ఉంచుతానని, గ్రామంలోని యువత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అన్నాడు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని సదుపాయాలను సమకూర్చుడానికి కృషి చేస్తా అన్నాడు ప్రతి సంవత్సరం పేద విద్యార్థులకు ఏదో ఒక సహాయాన్ని అందిస్తా అని తెలిపారు.

**వైద్య సదుపాయాలు మరియు కులవృత్తులకై**

గ్రామంలోని పల్లె దావఖానాలో అన్ని రకాల వైద్య సదుపాయాలు ఉండేలా చొరవ తీసుకుంటానని, అన్ని రకాల పరీక్షలు గ్రామ ఆసుపత్రిలో జరిగేలా ఏర్పాటు చేస్తా అన్నాడు అదేవిధంగా వెనుకబడిన కుల వృత్తులకు సంబంధించి ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రతి పథకాన్ని ప్రజలకు చేరేలా, కొత్త పెన్షన్లకు అర్హులైన వారందరికీ పెన్షన్లు మంజూరు అయ్యేలా బాధ్యత తీసుకుంటానని. గ్రామంలోని ప్రతి సమస్యను బాధ్యతగా తీసుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి, గ్రామ అభివృద్ధికి దోహదపడతానని 'ఖద్దరు బట్టలను చూసి కాదు కాలే కడుపుని'చూసి ఓటు వెయ్యండి అని, ఒక సామాన్యుడి ఆశయానికి విజయం అనే పట్టం కడితే అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని ఇంటింటి ప్రచారంలో ఓటర్లతో ముచ్చటించాడు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వార్డు మెంబర్ల ఏకగ్రీవం

## - ఐకమత్యంతో గెలుపు సాధ్యం

**భిక్కనూరు, డిసెంబర్ 5 (ప్రజాజ్యోతి)**

భిక్కనూరు మండలంలోని ఈసన్నపల్లి గ్రామంలో ఒకటో వార్డు మెంబర్ గా దేవనూరి నరేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాలుగవ వార్డు మెంబర్ గా కైరంకొండ పుష్పను,ఆరవ వార్డు మెంబర్ గా బొమ్మగారి రాజమణి ని ఏకగ్రీవంగా గ్రామ పెద్దల సమక్షంలో ఎలాంటి ఒత్తిళ్లకు తలవంచకుండా, ప్రశాంతమైన వాతావరణంలో స్నేహపూర్వకంగా, గ్రామస్తులు అంత ఐకమత్యంతో ఎన్నుకోవడం జరిగింది.

# విద్యుత్ ఘాతంతో ఆవు మృతి



**నాగిరెడ్డిపేట్,డిసెంబర్6 (ప్రజాజ్యోతి):** విద్యుత్ ఘాతానికి గురై ఆవు మృతిచెందిన సంఘటన మండలంలోని నాగిరెడ్డిపేట గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కిచ్చయ్యగారి శశాంక్ రెడ్డి రోజు మాదిరిగానే ఆవు మీద వేయడానికి గ్రామ శివారులోకి వెళ్ళగా. ప్రమాదవశత్తు విద్యుత్ ట్రాన్స్ఫారం కు ఆవు తగిలి విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందిందని ఆవు విలువ రూ.70 వేలు ఉంటుందని,ప్రభుత్వ పరంగా తనను ఆదుకోవాలని బాధితుడు కోరారు.

# ఇస్రోజీవాడిలో గంగయ్య ప్రచారానికి మంచి స్పందన

**కామారెడ్డి రూరల్ డిసెంబర్ 5 ప్రజా జ్యోతి**

సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న గంగయ్య శుక్రవారం ఇస్రోజీవాడి గ్రామంలో భారీ ప్రచార యాత్ర చేపట్టారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలుసుకున్న గంగయ్యను గ్రామస్థులు ఉత్సాహంగా ఆహ్వానించారు. గతంలో తాను చేసిన అభివృద్ధి పనులు, గ్రామానికి అందించిన సేవలను ప్రజలు గుర్తిస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు.

ప్రచారంలో మాట్లాడుతూ గంగయ్యు
"గ్రామాభివృద్ధే నా లక్ష్యం. గత సారిలో పూర్తి చేయలేకపోయిన పనులను ఈసారి పూర్తి చేస్తాను. గ్రామంలో నీటి సమస్య, రహదారులు, విద్యుత్ సదుపాయాలు, శానిటేషన్ కోసం కృషి చేస్తాను. ప్రజల ఆశీర్వాదాలతోనే ఈ గ్రామం మరింత ముందుకు సాగుతుంది," అన్నారు.



గ్రామస్తులు కూడా గంగయ్యకు తమ పూర్తి మద్దతును ప్రకటిస్తూ, గ్రామానికి నిబద్ధతతో పనిచేసే నాయకుడు అవసరమని తెలిపారు. ప్రచారంలో యువత, మహిళలు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అయ్యప్ప సామూహిక మహా పడిపూజ

## -పాల్గొన్న ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు



**నాగిరెడ్డిపేట్, డిసెంబర్ 06(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప సామూహిక మహా పడిపూజను అయ్యప్ప మాలదారులు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహా పడిపూజకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు హాజరై స్వామివారికి పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమం ముదిగొండ చంద్రం,రవి,వంశీ, వీరేందర్ గౌడ్ గురుస్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి, గణపతి, సుబ్రహ్మణ్యం స్వామికి ప్రత్యేక పూజలు చేసి అభిషేకాలు నిర్వహించారు. స్వామివారికి 18 పడిమెట్లను పూలమాలతో అలంకరించి స్వాముల శరణు ఘోషం మధ్య భజనలు కీర్తనలు పాడుతూ పడిపూజ చేశారు. ఈ పడిపూజకు ప్రాంతాలకు చెందిన సుమారు 100 మంది మాలాదారులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. పూజా కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రచారంలో జోరు పెంచిన బ్యాట్ గుర్తు అభ్యర్థి సందీప్

**రామారెడ్డి డిసెంబర్ 05 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థి వాడి వేడిగా ప్రచారం లో ముమ్మరంగా ముందుకు సాగుతున్న అభ్యర్థి నోముల సందీప్ కుమార్ బ్యాట్ గుర్తు కు అన్ని వర్గాల ప్రజలు ప్రచారంలో పాల్గొని అభ్యర్థి తరపున ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. అదేవిధంగా అభ్యర్థి యొక్క మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.



# గ్రామ ప్రగతి కోసం అవకాశం కల్పించండి

## టీవీ రిమోట్ అభ్యర్థి మహిపాల్



**రామారెడ్డి డిసెంబర్ 05 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ల్యాగల మహిపాల్ ప్రచారంలో భాగంగా ముమ్మరంగా గ్రామంలో భారీ ఎత్తున మహిళలతో ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఇదే క్రమంలో మహిపాల్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కొరకు అన్ని రంగాలలో, సంక్షేమ పథకాలలో గాని ఉపాధి, విద్య, ఉద్యోగ, క్రీడలు, సంబంధించిన వాటికి ప్రాధాన్యతనిస్తూ పుట్టిన ఊరుకు సేవ చేయడానికి అదృష్టాన్ని కలిగించాలని కోరుతూ ప్రతి ఒక్కరికి తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని మీయొక్క నిండు మనసుతో దీవించి సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించాలని మీయొక్క అమూల్యమైన ఓటును టీవీ రిమోట్ గుర్తుకు వేయాలని భారి ఎత్తున మహిళలు, యువత, యువకులు, ప్రచారంలో పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల వేగవంతం

## జనవరి 31లోపు పూర్తి చేయాలని డీఆర్‌డీఏ సూచనలు

## సిరికొండ మండలంలో అధికారులతో సమీక్ష

**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 5 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి డీఆర్‌డీఏ ఏపీడి ఓపాల్, ఫైనాన్స్ మేనేజర్ లక్ష్మీ ప్రసాద్, డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ శ్రీనివాస్ ప్రధాన అతిథులుగా హాజరై ఎఫ్ఏలు, మెట్లు, ఈజీఎస్ సిబ్బందితో విస్తృతంగా చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ..ఈ సంవత్సరం సిరికొండ మండలంలో సాంక్షన్ అయిన పనుల్లో ఇంకా మిగిలి ఉన్న అన్ని పనులు తప్పనిసరిగా జనవరి 31లోపు పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

వచ్చే ఏడాది 2026%-%27 సంవత్సరం ఉపాధి హామీ ప్రణాళికను వెంటనే సిద్ధం చేయాలని సూచించారు.సోమవారం నుండి పనులను వేగవంతంగాప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు.అదేవిధంగా, సిరికొండ మండలంలోని ఉపాధి హామీ కూలీలు తమ డిమాండ్లను సమర్పించి, ప్రతి గ్రామపంచాయతీకి నిర్ణయించిన లక్ష్యాన్ని చేరుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు.సమీక్షలో ఏపీవో రాజశేఖర్ ఈజీఎస్ సిబ్బంది, ఎఫ్ఏలు, మేట్ లు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





## ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ ఆమ్ దాన్ కుమారుని వివాహానికి ఎమ్మెల్యే భూపతిరెడ్డికి ఆహ్వానం



**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 5 (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ ఆమ్ దాన్ తన కనిష్ట కుమారుడు జైద్ బిన్ తాహెర్ వివాహానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డికి శుక్రవారంమర్యాదపూర్వకంగా అందజేశారు. ఈ నెల 7న నిజామాబాద్ బోర్గం పి లోని భూమారెడ్డి కన్వెన్షన్ సెంటర్లో జరగనున్న ఈ శుభముహూర్తానికి ఎమ్మెల్యేను స్వయంగా కలసి ఆహ్వానించిన తాహెర్ బిన్ ఆమ్ దాన్, కుటుంబ సభ్యులు పెళ్లి ఏర్పాట్ల గురించి ఎమ్మెల్యేతో స్నేహపూర్వకంగా చర్చించారు. ఎమ్మెల్యే భూపతిరెడ్డి తాహెర్ కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ వధూవరులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పారిపెల్లి గంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరిన బర్దిపూర్ బిఆర్ఎస్ నాయకులు

**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 5 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం డిచ్ పల్లి మండలం బర్దిపూర్ గ్రామంలో రాజకీయ వేడి పెరిగింది. బిఆర్ఎస్, కీలక నాయకులు సహా 50 మంది ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీలో చేరి గ్రామ రాజకీయాల్లో మార్పు తెచ్చారు. నిజామాబాద్ రూరల్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి కండువా కప్పి వారిని ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు.

రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ

"కాంగ్రెస్ పేదల పార్టీ. అందిస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, నాయకులు మా వైపుఆకర్షితులవుతున్నారు" అని అన్నారు. ఎస్టీలకు అన్ని సౌకర్యాలు, రిజర్వేషన్లు కల్పించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత రేషన్ కార్డు, ఉచిత సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు వడ్డీ లేని రుణాలు, రైతు బీమా, రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాలే కాంగ్రెస్ బలోపేతానికి కారణమని పేర్కొన్నారు.

గత ప్రభుత్వాలు కమిషన్ల రాజకీయాలు చేసి ప్రజలకు న్యాయం చేయలేదని విమర్శించిన ఎమ్మెల్యే, రాబోయే బర్దిపూర్ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి సమక్షంలో, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వెంకట్ రెడ్డి,మాజీ సర్పంచ్ నారాయణ రెడ్డి నేతృత్వంలో బి



ఆర్ ఎస్ సీనియర్ నాయకులు సిరికొండ సుభాష్ రెడ్డి, మన్నే గోపాల్,బాల్ రెడ్డి,కానుకరాజు,గంగారెడ్డి,తదితరులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో నారాయణ రెడ్డి,భాగరెడ్డి,రాంరెడ్డి,జితేందర్ నిరేడి దాస్,నర్సయ్య,దేవరాజ్,రవి,సురేష్ తదితరులు పాల్గొన్నారు.


## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు బయలుదేరిన అండర్ 20 నిజామాబాద్ జిల్లా బాలుర కబడ్డీ జట్టు.



ప్రజా జ్యోతి నిజామాబాద్ జిల్లా

ఈ నెల 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు మహబూబ్ నగర్ జిల్లాలో జరగబోయే ఇంటర్ డిస్ట్రిక్ట్ కబడ్డీ చాంపియన్షిప్ %-%2025 పోటీలలో పాల్గొనడానికి ఈ రోజు ఉదయం జిల్లా కబడ్డీ జట్టు మహబూబ్ నగర్ జిల్లా కి బయలుదేరింది అని నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఆంద్యాల లింగయ్య %ఖ%. గంగాధర్ రెడ్డి తెలిపారు...

# బెల్ట్ షాప్ లపై మెరుపు దాడి చేసిన పోలీసులు



## 77 వేల రూపాయల మద్యం స్వాధీనం

ఇందల్వాయి డిసెంబర్ 5 ( ప్రజా జ్యోతి న్యూస్)

పంచాయతీ ఎన్నికల దృశ్య గ్రామీణ ప్రాంతాలలో ఎన్నికలు సజావుగా జరగాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో గ్రామీణ ప్రాంతాలలో గల గొలుసు దుకాణాలపై పోలీసులు దాడులు చేస్తూ అక్రమంగా నిలువ చేసిన మద్యం తో పాటు మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకొని యజమానులపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ సందీప్ తెలిపారు, ఈ మేరకు పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి మండలంలోని గౌరారం గ్రామంలో అక్రమంగా మద్యం పెద్ద ఎత్తున నిల్వచేసిన సమాచారం తెలుసుకున్న పోలీసులు మధ్యాహ్నం గొలుసు దుకాణం పై దాడి చేసి అక్రమంగా మద్యం నిల్వ చేసినటువంటి సుమారు 77 వేల మద్యాన్ని స్వాధీనం చేసుకొని బెల్ట్ షాప్ యజమాని గోధా చిన్న సాయిలు పై కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని ఎస్ఐ సందీప్ తెలిపారు, ఈ మేరకు స్వాధీనం చేసుకున్న మద్యం ఇందల్వాయి పోలీస్ స్టేషన్కు తరలించారు, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సందీప్ తెలిపారు, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న విషయం విధితమే గ్రామీణ ప్రాంతాలలో ఎవరైనా మద్యం విక్రయించిన నిలువచేసిన చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అక్రమార్కులకు రెడ్డి అలర్ట్ పంచాయతీ ఎన్నికలలో ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు

**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 5 (ప్రజా జ్యోతి)**

పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ విస్తృత తనిఖీలు నిర్వహిస్తుంది శుక్రవారం సాయంత్రం సిరికొండ మండల కేంద్రంలో హెచ్ పి పెట్రోల్ బంక్ ముందు ఎస్ సంజీవ్ బి గంగాధర్ హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వర్ సీసీ సంజీవ్ ఆధ్వర్యంలో కదిలి ప్రతి వాహనాలను తనిఖీ చేస్తున్నారు. అనుమానం ఉన్న లారీ బస్సు కారు బైక్ లను ఆపి తనిఖీ నిర్వహిస్తున్నారు ఓటర్లను ప్రభావితం చేసే మద్యం డబ్బు లను తరలిస్తే బండి సీజ్ చేస్తామని ఫ్లాయింగ్ స్క్వాడ్ సంజీవ్ తెలిపారు

